జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ గురువారం 8 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967




## కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ ప్రభుత్వానికి తోత్తుగా వ్యవహారిస్తున్నారు

### ఇండియా కూటమీ ఆధ్వర్యంలో జ్ఞానేశ్‌కుమార్ దిష్టి బొమ్మ దహనం

కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ ప్రభుత్వానికి తోత్తుగా వ్యవహారి స్తున్నా రని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అధ్యక్షతన కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని తక్షణమే రాజీనామా చేయాలని బుధవారం నిజామాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




### విద్యార్థులు, ప్రజలు అపరిచిత కాల్స్, లింకులు, ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా శ్రీనిధి డిగ్రీ, పీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి)**

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా పోలీసులు సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాల తీరుతెన్నులు, మోసగాళ్లు అనుసరిస్తున్న విధానాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కే. నరసింహారెడ్డిని కలిసి సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు.

**పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు**

ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఇంటి నుంచే పని, అధిక ఆదాయం వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు వివరించారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ ముందుగా డబ్బులు చెల్లించాలని కోరడం, బ్యాంకు వివరాలు లేదా ఓటీపీలు అడగడం వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**ఆన్‌లైన్ షాపింగ్‌లో అప్రమత్తత అవసరం**

ఆన్‌లైన్ షాపింగ్ సమయంలో తక్కువ ధరలకు ఖరీదైన వస్తువులు ఇస్తామంటూ వచ్చే ప్రకటనలను చూసి తొందరపడి చెల్లింపులు చేయవద్దని సూచించారు. నకిలీ వెబ్‌సైట్లు, నకిలీ ఆఫర్లు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా కూడా మోసాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇతరుల పేరుతో నకిలీ పరిచయాలు ఏర్పరచుకుని డబ్బులు అడగడం, నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా మోసాలకు పాల్పడటం వంటి ఘటనలు




## బీబీపేట్ పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.



## కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లు



### కల్తీ కళ్ళు విక్రయాల జోరు ప్రజల బేజారు..

### రైతులు, పేద ప్రజల ఆవేదన

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) అక్టోబర్. 7** ఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరందుకున్నాయి, కనివిని ఎరుగని రీతిలో ఇందల్వాయి మండలంలోని కల్తీ కళ్ళు వ్యాపారులు సిండికేట్ గా మరి కల్తీకలను అధిక ధరలకు విక్రయిస్తుంది. దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం స్పందించడం లేదని ఇందల్వాయి

# రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### రూ.5 వేల గౌరవ వేతనం.. రూ.300 కమిషన్ ఇవ్వాలి

### లేబర్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి

### నిజాంసాగర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

### కలెక్టర్ కార్యాలయం ఎదుట నినాదాలు.. ధర్నా

### ఎన్నికల హామీల అమలుకు రేషన్ డీలర్ల డిమాండ్



# బీబీపేట్ పిఏసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.

**రైతులకు అండగా పనిచేయాలి...!**

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా పాక్స్ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీబీపేట్ నూతన చైర్మన్ సుతారి రమేష్ ని అభినందించి,రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బీబీపేట్ సర్పంచ్ సాత్విక సాయి, బీబీపేట్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఆశబోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, నాయకులు భారత్, టీంకు, డేవిడ్, అనిరుద్, భూమాగౌడ్, మధు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్, ప్రదీప్ మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు

## కల్లు దుకాణానికి తాళం



**ధర పెంపుపై గ్రామస్థుల ఆగ్రహం.. పాత ధరకే విక్రయించాలని డిమాండ్**

**నస్రుల్లాబాద్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** కల్లు ధరను ఒక్కసారిగా పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు కల్లు దుకాణానికి తాళం వేసిన ఘటన కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ముందస్తు సమాచారం లేకుండా కల్లు సీసా ధరను రూ.10 నుంచి రూ.15కు పెంచడంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ధర పెంపుపై గ్రామస్థులు దుకాణదారులను ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం రాకపోవడంతో వారంతా ఏకమయ్యారు. అనంతరం కల్లు దుకాణాన్ని మూసివేసి తాళం వేశారు. గతంలో ఉన్న రూ.10 ధరకు కల్లు విక్రయించాలని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ధరలు పెంచడం సరికాదని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, బీర్కూర్ మండలంలోని మరో గ్రామంలోనూ కల్లు ధర పెంచడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన కొన్ని రోజుల క్రితం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వరుసగా కల్లు ధరలు పెంచుతుండటంపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలన



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కామారెడ్డి జిల్లాలోని ఈవీఎం గోదామును నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఉద్యమం - బాలగోపాల్ కార్యాచరణ

**అక్టోబర్ 8 బాలగోపాల్ 17 వ వర్ధంతి**

**జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**అసాధారణ మేధస్సు, నిరంతర అధ్యయనం, విస్తృత విషయ పరిజ్ఞానం, వాగ్ధాటి రచనా కౌశలం, ఆత్మీయత, ఆచరణశీలత, నిబద్ధత, నిమగ్నత, కార్యదీక్ష, అంకితభావం మరియు మానవీయతా సుగుణం మొదలైన లక్షణాలన్నింటిని తనలో మూర్తీభవింపజేసుకున్న అపురూప మేధావి బాలగోపాల్. కశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా తలెత్తిన హక్కుల ఉల్లంఘనలపై ఆయన అవిశ్రాంతంగా ఉద్యమించారు. ప్రత్యేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన హక్కుల ఉద్యమాలకు దశ–దిశను నిర్దేశించారు. బాలగోపాల్ మధ్య తరగతి బ్రాహ్మణ పండిత కుటుంబంలో 1952, జూన్ 10 నాడు నాగమణి, పార్థనాథశర్మ దంపతులకు జన్మించారు. బాలగోపాల్ వరంగల్ లోని రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎం.ఎస్సీ అప్లైడ్ మాథ్స్ ని అభ్యసించి అక్కడే డాక్టరేట్ చేస్తున్న క్రమంలో అక్కడ జరుగుతున్న రాడికల్ విద్యార్థి సంఘం కార్యక్రమాలను మరియు ప్రజా పోరాటాలను సునిశితంగా పరిశీలించి రాజకీయ, తాత్విక సంఘర్షణలకు లోను అయ్యారు. 'తాను ప్రజల కోసం ఒక క్రియాశీల కార్యకర్తగా పనిచేయాలి' అని బాలగోపాల్ బలంగా నిర్ణయించుకొని 1981 లో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘంలో చేరి 1983 నాటికి పౌరహక్కుల సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పౌర హక్కుల ఉద్యమం స్వతంత్రంగా తన చుట్టూ ఉన్న అన్ని ఉద్యమాలలో నైతిక విలువల సార్వజనీతను ముందుకు తీసుకుపోతూ వాటి వ్యవస్థీకరణ కోసం ప్రయత్నాలు మరియు ప్రయోగాలు చేయాలి అని బాలగోపాల్ ప్రతిపాదించారు. 'సామాజిక మార్పులో నక్సలైట్ ఉద్యమాలతో పాటుగా ఇతర ఉద్యమాలు కూడా భాగం అయినప్పుడు పౌర హక్కుల సంఘం కేవలం నక్సలైట్ ఉద్యమాలతో మాత్రమే సరిపుచ్చుకోకుండా ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న అన్ని రకాల ఉద్యమాల గురించి కూడా పట్టించుకోవాలి' అనే దానికి బాలగోపాల్ సైద్ధాంతిక రూపాన్ని తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రయత్నంలో భాగంగా 'పౌర హక్కుల సంఘంలో ఆ అంతర్గత ఆలోచనని మౌలికంగా మార్చలేము' అనే ఆలోచనతో ఆయన పౌర హక్కుల సంఘం నుండి నిష్క్రమించారు. పీడిత వర్గ ప్రజల సాధారణ పౌర హక్కులతో పాటు సామాజిక, ప్రజాస్వామిక హక్కులను కూడా బాలగోపాల్ గుర్తించి అందుకు అనుగుణంగా 1998, అక్టోబర్ 11 నాడు 'మానవ హక్కుల వేదిక' ( హెచ్.ఆర్.ఎఫ్ ) ను స్థాపించారు. ఎస్.జీవన్ కుమార్, ఎ.సునీత, మధుసూదన్ రాజ్ తదితరులను కన్వీనర్ లుగా ప్రకటించారు. ఒక రకంగా అస్తిత్వ ఉద్యమాలు అందించిన హక్కుల అవగాహనను విస్తృతపరిచే దిశలో మానవ హక్కుల వేదిక ఏర్పడడం గమనార్హం. రాజ్యంతో పాటు రాజ్యేతర శక్తులు సృష్టించే హక్కుల ఉల్లంఘనలపై కూడా హక్కుల ఉద్యమం దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరాన్ని మానవ హక్కుల వేదిక గుర్తించింది. మానవ హక్కుల ఆచరణలో 'హిందూత్వ హింస'ను ప్రతిఘటించడాన్ని ఒక ప్రధాన అంశంగా బాలగోపాల్ ప్రతిపాదించి మానవ హక్కుల అజెండాగా విస్తరించారు.మానవ హక్కుల వేదికలో భాగంగా బాలగోపాల్ విశాఖపట్నం అభివృద్ధి ప్రాజెక్ట్ కింద స్థానభ్రంశం అయ్యే గిరిజనుల హక్కుల కోసం, భూమి కోసం ఉద్యమించారు. అలాగే ఖమ్మం, తూర్పు గోదావరి జిల్లాలో నిర్వాసితుల కోసం ఆయన కోర్టు ద్వారా పిటిషన్లు వేసి ఉద్యమించారు. 1/70 గిరిజన భూమి రక్షణ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరుల నివాసాలకు అనుకూలంగా ఉత్తర్వులు జారీచేయడాన్ని బాలగోపాల్ తీవ్రంగా వ్యతిరేకించి ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టులో వేసి ఆ ప్రక్రియను అడ్డుకున్నాడు. రంపచోడవరం ఏజెన్సీలో 1400 ఎకరాల భూమికి సంబంధించిన గిరిజనేతరుల క్రయవిక్రయాలను కోర్టు ద్వారా ఆయన నిలువరించగలిగారు. గిరిజనేతరులకు అనుకూలంగా ఇస్తున్న భూమి రక్షణ ఉత్తర్వులు జారీ చేసే మండల రెవెన్యూ అధికారి అధికారాన్ని పోలవరం మండలం ఇటుకల కోట భూమి వివాద కేసులో ఆయన హైకోర్టులో సవాలు చేసి నిలువరింపజేశారు. అలాగే ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఓపెన్ కాస్ట్ లకు వ్యతిరేకంగా బాలగోపాల్ ఉద్యమించారు. నెల్లూరు జిల్లా తడ వద్ద స్థాపించిన తొలి సెజ్ కర్మాగారం అపాచీ కారణంగా బాధితులకు అండగా ఆయన ఉద్యమించారు. అలాగే విశాఖపట్నం జిల్లా సోంపేటలో థర్మల్ పవర్ ప్లాంట్ కి వ్యతిరేకంగా ఆయన ఉద్యమించారు.

ఆ రకంగా బాలగోపాల్ మానవ హక్కుల వేదికలో భాగంగా అనేక ప్రజా సమస్యలపై ఉద్యమించారు. 'ఒక రాజకీయ సిద్ధాంతం పట్ల నిబద్ధత గాని, ఒక రాజకీయ ఉద్యమ అవసరాలు గాని, ఒక సామాజిక వర్గం ప్రయోజనాలు గాని గాక కొన్ని విలువల పట్ల నిబద్ధతతో మనమందరం ఒక దగ్గరికి వచ్చాం. ఆ విలువల వెలుగులో సమాజాన్ని, మానవ జీవితాన్ని అర్థం చేసుకుంటూ దానిని ప్రజాస్వామికరించడానికి, మానవీకరించడానికి అవసరమైన కార్యరంగాన్ని నిర్దేశించుకుని చేపడుతున్న ఈ కార్యక్రమాలు అన్ని అణగారిన వర్గాల ఆరాటాలకు ఆసరా ఇస్తాయి. కాని మనకు ప్రయాణంగా ఆ ఆరాటంలో వ్యక్తమయ్యే విలువలు ఉండాలి. ఇది ప్రజా ఉద్యమాల చరిత్రలో ఒక కొత్త ప్రయోగం. దీనిని విజయవంతంగా ముందుకు తీసుకుపోయినట్లయితే ప్రజాస్వామ్య భావనకు బలం చేకూర్చిన వాళ్ళం అవుతాము' అని అనంతపూర్ లో జరిగిన మానవ హక్కుల వేదిక మూడవ రాష్ట్ర మహాసభలో బాలగోపాల్ చేసిన ప్రసంగం ఆయన దార్శనికతకు అద్దం పట్టింది.బాలగోపాల్ మానవయ హక్కుల వేదికలో భాగంగా భూసమస్యలు, నిర్వాసితుల సమస్యలు, పర్యావరణ సమస్యలు, ఓపెన్ కాస్ట్ సమస్యలు, ఆదివాసుల సమస్యలు, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు, ప్రత్యేక ఆర్థిక మండలులకు వ్యతిరేకంగా మరియు అభివృద్ధి పేరుతో జరిగే ప్రకృతి వనరుల దోపిడి విధ్వంసానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. అలాగే చట్ట పరిధిలో ఉన్న హక్కులకు భంగం కలిగిన ప్రతిచోటా ఆయన అవిశ్రాంతంగా ఉద్యమించారు. 'భయం నుండి బయటపడి నిర్భయంగా ప్రశ్నించగలగాలి. అలాగే రాజకీయ, సామాజిక జీవితంలో విలువలను పెంపొందించడానికి కృషి చేయాలి' అని బాలగోపాల్ పేర్కొనేవారు.కేవలం 32 మందితో ఏర్పడిన మానవ హక్కుల వేదిక ( హెచ్.ఆర్. ఎఫ్) ని 300 మంది చురుకైన సభ్యులతో కూడిన సంస్థగా మలచడంలో బాలగోపాల్ కృషి ఎంతగానో ఉంది. అంతిమంగా ఆయన హక్కుల ఉద్యమానికి తలమానికంగా నిలిచారు. మానవ హక్కుల వేదికలో ఆయన నూతన ఒరవడితో తనదైన ప్రజాస్వామిక కార్యచరణతో నిరుపమాన కృషి చేశారు. అతి సామాన్యుడిగా జీవించి ప్రజా హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న బాలగోపాల్ 2009, అక్టోబర్ 8 నాడు మరణించినను 'ఎన్నటికి చెరగని హక్కుల స్ఫూర్తి'గా వెలుగొందుతున్నారు.

## పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి కొనుగోళ్లపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సీజన్‌లో పత్తికి క్వింటాల్‌కు రూ.8,667/- కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పత్తిలో తేమ శాతం, నాణ్యత, రకాన్ని బట్టి ధరలో మార్పులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు పత్తిని ఇంటి వద్దనే బాగా ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులకు పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్1800-599-5779ను సంప్రదించి సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. అలాగే సీసీఐ వాట్సాప్ చాట్‌బాట్ నంబర్ 88972-81111 ద్వారా సీసీఐ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సేవలు, సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు.గత సంవత్సరం మాదిరిగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా జిల్లాలోని మద్నూర్‌లో ఉన్న 7 జిన్నింగ్ మిల్లులు, గాంధారిలోని 1 జిన్నింగ్ మిల్లులో పత్తిని విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని 67 రైతు వేదికల్లో 67 తేమ కొలిచే పరికరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావడానికి ముందే రైతు వేదికల వద్ద తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా వ్యవసాయ అధికారి విజయభారతి, అటవీ శాఖ అధికారులు సంధాన, విజయ్, మద్నూర్, గాంధారి మార్కెట్ కమిటీ కార్యదర్శులు, డీఎస్పీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, ఎఫ్‌పీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -7(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన ఇళ్లకు భూమిపూజ నిర్వహించి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మా శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా గుడిసెలు, రేకుల ఇళ్లు లేకుండా ప్రతి పేదవాడికి పక్కా ఆర్‌సీసీ భవనం నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం కంకణబద్ధులై పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు గారి ప్రత్యేక శ్రద్ధతో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మా శ్రీకాంత్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జెగ్జీవన్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మంచిర్యాల విద్యాసాగర్, కౌన్సిలర్లు సిద్ది శ్రీధర్, సయ్యద్ గఫార్, అట్కారి చంద్రయ్య, దశరథ్, కో-ఆప్షన్ సభ్యులు పప్పు వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు రఫీక్, వసీమ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లు

**కల్తీ కళ్ళు విక్రయాల జోరు ప్రజల బేజారు..**

**రైతులు, పేద ప్రజల ఆవేదన**





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) అక్టోబర్. 7** ఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరందుకున్నాయి, కనివిని ఎరుగని రీతిలో ఇందల్వాయి మండలంలోని కల్తీ కళ్ళు వ్యాపారులు సిండికేట్ గా మరి కల్తీకలను అధిక ధరలకు విక్రయిస్తుంది. దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం స్పందించడం లేదని ఇందల్వాయి మండలానికి చెందిన కళ్ళు విక్రయాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇందల్వాయి మండల కేంద్రంలోని కల్లు దుకాణాల్లో అధిక ధరలకు కల్లు విక్రయిస్తున్నారంటూ రైతులు, పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి వచ్చిన కూలీలు, రైతులు సేదతీరేందుకు కల్లు దుకాణాలకు వస్తుండగా, నిర్ణయించిన ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెట్టు నుండి సేకరించిన కల్లును మాత్రమే విక్రయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా పేర్కొన్నప్పటికీ సంబంధిత అధికారులు వ్యాపారుల ముడుపులకు ఆశపడి కల్తీకల్లు విక్రయాలకు సహకారం అందిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు, జిల్లా ఎక్సైజ్ కమిషనర్ అవినీతి ఆరోపణ కేసులో జైలు జీవితం గడుపుతున్న దృశ్యం ప్రజలకు సుపరిచితమే, అయినా ఎక్సైజ్ కమిషనర్ స్థాయి నుండి ఎస్సై స్థాయి కానిస్టేబుల్ స్థాయి వరకు అవినీతి ఉచ్చులో మునిగి తేలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, రూ.10 ఉండాల్సిన సీసాను రూ.15కు విక్రయిస్తున్నారని పలువురు వినియోగదారులు వాపోతున్నారు. కల్లు దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి పేద ప్రజలను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వం రైతులు, పేద ప్రజల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంటే, మరోవైపు కల్లు దుకాణాల్లో అధిక ధరల వసూళ్లతో ప్రజలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాలను తనిఖీ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు, పేద ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వెంకట్ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకట్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ, మందులు మరియు ఇతర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిలో డ్యూటీ చేస్తున్న సిబ్బందిని హాజరు తనిఖీ చేయగా కొందరు గైహాజరైనట్లు తెలిపారు. వీరిపై ఆరోగ్యశాఖ తరఫున శాఖ పరమైన చర్యలు తీసుకోబడుతుం



దని డిఎంహెచ్వో పత్రిక ముఖంగా తెలిపారు

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు గర్గుల్ విద్యార్థుల ఎంపిక

**అభినందించిన పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం, ఉపాధ్యాయులు**



**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హాకీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాలలో హర్షం వ్యక్తమైంది. రాష్ట్ర స్థాయి అండర్-17 హాకీ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 4వ తేదీన ఆర్మూర్‌లోని మినీ స్టేడియంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) సెక్రటరీ ఆలివేలి మంగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన గర్గుల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్-17 హాకీ పోటీలకు ఎంపికయ్యారు.
రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 హాకీ క్రీడా పోటీలు ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్‌లోని మాంటిసోరి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గర్గుల్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున పాల్గొననున్నారు. బాలుర విభాగంలో తులసి కుమార్, అక్షయ్, వర్షిత్, లక్ష్మణ్, బాలికల విభాగంలో వీణ, అభినయ, భవాని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గర్గుల్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వీరబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారుల ఎంపిక సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీదేవి, సురేష్, సుస్మిత, ప్రసాద్, బాలగంగాధర్, రవికిరణ్ తదితరులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. నోముల మధుసూదన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ గర్గుల్

# జుక్కల్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం





**జుక్కల్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత చేరువ చేసేందుకు జుక్కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతన ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సావిత్రి సాయగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి కలిసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సావిత్రి సాయగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కంప్యూటర్ విద్యతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల ఎంఈఓ తిరుపతయ్య మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికత ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి సదుపాయాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బూట్లు, బెల్టులను అందజేశారు. విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుని తమ విద్యా ప్రగతిని మెరుగుపరుచుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఫిర్దోస్, పాఠశాల చైర్మన్ శిషాబాయి, గ్రామ యువకులు విజయ్, విట్టల్, సీఆర్‌పీ విజయ ప్రకాష్, భీమ్రావు, ఉపాధ్యాయులు రోహిణి, సంజయ్, బస్వంత్, ఆర్తి తదితరులు పాల్గొన్నారు.

## రామారెడ్డి పీహెచ్‌సీని ఆకస్మిక సందర్శన




**డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకట్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)**రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకట్ సార్ ఆకస్మికంగా సందర్శించి, పీహెచ్‌సీలోని వైద్య సేవలు మరియు సిబ్బంది హాజరు, విధుల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి విధులకు సమయపాలనతో హాజరై, తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని డాక్టర్ ఎం. సురేష్ కి ఆదేశించారు.విధులకు గైర్హాజరయ్యే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులకు హాజరు, సమయపాలన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

## నల్లవెల్లి గ్రామ వీఆర్ఏ నీరెడ్డి సాయిలు మృతి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 7** ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ నీరెడ్డి సాయిలు బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతికి మండల వీఆర్ఏ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షుడు బాలగంగారం బాల నారాయణ, చరణ్ రవి, చెక్ పవర్ బాలగంగారం, అనిత తదితరులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సైబర్ నేరాలపై కామారెడ్డి పోలీసుల అవగాహన కార్యక్రమం




**కామారెడ్డి అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ జాగ్రత్త దివస్ సందర్భంగా శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు.కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం ఆధ్వర్యంలో సైబర్ జాగ్రత్త దివస్ సందర్భంగా శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి గారిని కలిసి సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు.అనంతరం కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, ఆన్లైన్ షాపింగ్ మోసాలు, ఇతరుల పేరుతో నకిలీగా పరిచయం చేసుకుని చేసే మోసాలు, రుణాల పేరుతో జరిగే మోసాలపై వివరించారు.సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేరాల సహాయ నంబర్కు ఫోన్ చేయాలని, ... ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.అపరిచిత ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్లైన్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని పోలీసులు సూచించారు.

## క్యాన్సర్ బాధితురాలికి వైద్య సేవలు



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 7** లింగంపేట మండలంలోని ముంబాజిపేట్ తండాకు చెందిన ధూప్తి బాయిని క్యాన్సర్ సోకిందని డాక్టర్స్ వచ్చి పరిశీలన చేశారు, వైద్యులు,డాక్టర్ రాజేష్, ఎం ఎల్ హెచ్ పి సమత, ఆమె ఇంటి పరిసరాలను పర్యవేక్షించారు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మెరుగైన చికిత్స కోసం ధూప్తి బాయిని కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి








**విద్యార్థులు, ప్రజలు అపరిచిత కాల్స్, లింకులు, ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా శ్రీనిధి డిగ్రీ, పీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి)** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా పోలీసులు సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శ్రీనిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాల తీరుతెన్నులు, మోసగాళ్లు అనుసరిస్తున్న విధానాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కే. నరసింహారెడ్డిని కలిసి సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు.

**పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు**

ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఇంటి నుంచే పని, అధిక ఆదాయం వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు వివరించారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ ముందుగా డబ్బులు చెల్లించాలని కోరడం, బ్యాంకు వివరాలు లేదా ఓటీపీలు అడగడం వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**ఆన్‌లైన్ షాపింగ్‌లో అప్రమత్తత అవసరం**

ఆన్‌లైన్ షాపింగ్ సమయంలో తక్కువ ధరలకు ఖరీదైన వస్తువులు ఇస్తామంటూ వచ్చే ప్రకటనలను చూసి తొందరపడి చెల్లింపులు చేయవద్దని సూచించారు. నకిలీ వెబ్‌సైట్లు, నకిలీ ఆఫర్లు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా కూడా మోసాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.

వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు

ఇతరుల పేరుతో నకిలీ పరిచయాలు ఏర్పరచుకుని డబ్బులు అడగడం, నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా మోసాలకు పాల్పడటం వంటి ఘటనలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. అలాగే రుణాలు ఇప్పిస్తామంటూ ముందస్తు రుసుములు వసూలు చేయడం, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వంటి సున్నితమైన సమాచారాన్ని సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు సూచించారు. బ్యాంకు లేదా ఇతర అధికారిక సంస్థల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని స్పష్టం చేశారు.

**మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి**

సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేరాల సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు. అలాగే www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోసం జరిగిన వెంటనే స్పందించడం ద్వారా బాధితుడి డబ్బును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని, అందువల్ల ఘటనను దాచకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రజల అప్రమత్తత, బాధ్యతాయుతమైన ఆన్‌లైన్ వినియోగం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి







**రూ.5 వేల గౌరవ వేతనం.. రూ.300 కమిషన్ ఇవ్వాలి**

**లేబర్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి**

**నిజాంసాగర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**

**కలెక్టర్ కార్యాలయం ఎదుట నినాదాలు.. ధర్నా**

**ఎన్నికల హామీల అమలుకు రేషన్ డీలర్ల డిమాండ్**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్లు కదం తొక్కారు. తమ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో రేషన్ డీలర్లు ర్యాలీలో పాల్గొని తమ డిమాండ్లకు అనుకూలంగా నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న రేషన్ డీలర్లు అక్కడ ధర్నా చేపట్టారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రేషన్ డీలర్ల జీవనోపాధికి భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

**మూడేళ్లు గడుస్తున్నా హామీల అమలు ఏది?**

ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. రేషన్ డీలర్లు ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను నిరంతరం పంపిణీ చేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రేషన్ డీలర్లు తమ దుకాణాలను నిర్వహించడంతో పాటు సరుకుల దిగుమతి, నిల్వ, పంపిణీ తదితర పనులను నిర్వహించాల్సి వస్తోందని చెప్పారు. అయితే తమకు వచ్చే కమిషన్‌తో దుకాణాల నిర్వహణ, ఇతర ఖర్చులను భరించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి రేషన్ డీలర్లకు ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

**రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలి**

రేషన్ డీలర్ల ప్రధాన డిమాండ్లలో ఒకటైన నెలకు రూ.5 వేల గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని సురేందర్ డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లు ప్రజలకు సేవలందిస్తున్న నేపథ్యంలో వారికి గౌరవ వేతనం అందించడం ద్వారా కొంత ఆర్థిక భరోసా కల్పించవచ్చన్నారు. ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. హామీల అమలుపై రేషన్ డీలర్లు ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదన్నారు.

**రూ.300 కమిషన్ ఇవ్వాలి**

ప్రస్తుతం రేషన్ డీలర్లకు అందుతున్న కమిషన్‌తో దుకాణాల నిర్వహణ ఖర్చులు భరించడం కష్టంగా ఉందని సురేందర్ తెలిపారు. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని క్వింటాల్‌కు రూ.300 కమిషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల నిర్వహణకు అద్దె, విద్యుత్, సరుకుల నిర్వహణ, ఇతర ఖర్చులు ఉంటాయని, వీటన్నింటినీ డీలర్లు స్వయంగా భరించాల్సి వస్తోందన్నారు. కమిషన్ పెంచితేనే రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందుల నుంచి కొంతమేర బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు.

**లేబర్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి**

రేషన్ సరుకుల దిగుమతి, లోడింగ్, అన్‌లోడింగ్ తదితర పనులకు అయ్యే లేబర్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సురేందర్ కోరారు. ఇప్పటికే తక్కువ కమిషన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రేషన్ డీలర్లపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు సరుకులు సక్రమంగా అందించడంలో డీలర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా కొనసాగించేందుకు డీలర్ల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. 100 క్వింటాళ్ల లోపు డీలర్ల పరిస్థితి దయనీయంగా ఉంది ప్రత్యేకంగా 100 క్వింటాళ్ల లోపు రేషన్ సరుకులు పంపిణీ చేసే డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సురేందర్ తెలిపారు. తక్కువ పరిమాణంలో సరుకులు పంపిణీ చేయడం వల్ల వారికి వచ్చే కమిషన్ కూడా తక్కువగా ఉంటుందని చెప్పారు. అయితే దుకాణాల నిర్వహణకు అయ్యే ఖర్చులు మాత్రం అలాగే ఉంటాయని అన్నారు. చిన్న డీలర్లకు వచ్చే ఆదాయం, వారి నిర్వహణ ఖర్చుల మధ్య వ్యత్యాసం పెరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించి 100 క్వింటాళ్ల లోపు ఉన్న రేషన్ డీలర్లకు ప్రత్యేకంగా ఉపశమన చర్యలు తీసుకోవాలని కోరారు.

**రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి**

రేషన్ డీలర్ల సమస్యలను కేవలం వారి వ్యక్తిగత సమస్యలుగా కాకుండా ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం పరిగణించాలని సురేందర్ అన్నారు. డీలర్లపై ఆర్థిక భారం పెరిగితే దాని ప్రభావం రేషన్ దుకాణాల నిర్వహణపై పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి డీలర్ల సమస్యలపై చర్చించి పరిష్కారం చూపాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ రేషన్ డీలర్లు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం ద్వారా తమ సమస్యల తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని రేషన్ డీలర్లు పేర్కొన్నారు.

**కలెక్టరేట్ వద్ద హోరెత్తిన నినాదాలు**

నిజాంసాగర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వచ్చిన రేషన్ డీలర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో గుమిగూడారు. తమ డిమాండ్లకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలి, రూ.300 కమిషన్ అమలు చేయాలి, లేబర్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలి, 100 క్వింటాళ్ల లోపు ఉన్న డీలర్ల సమస్యలను పరిష్కరించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం రేషన్ డీలర్ల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు సురేందర్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రేషన్ డీలర్ల సమస్యలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు



**మెండోరా , ముప్కాల్ అక్టోబర్ 7** మెండోరా మండలంలోని బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాల లో గురువారం గాంధారి మండలం పేట్ సంఘం వెల్ఫేర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు 20వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు బాలరాజు, బాలార్జున్ గౌడ్ లు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థుల సహాయ సహకారాలతో ఏర్పడిన పెట్ సంఘం ట్రస్టు ద్వారా ఈ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, విద్యార్థులు మంచిగా చదివి కన్న తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓ రమేష్ ఉపాధ్యాయులు కవిత అరుంధతి, ట్రస్ట్ సభ్యులు భూమేశ్వర్ సంగ్రామ్, ప్రవీణ్, అఖిల్ గౌడ్ భాస్కర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం



**ఓబీసీ పై మాట్లాడని రాజకీయ పార్టీ నేతలు**

**బీసి ద్రోహులు**

**నీల నాగరాజు**

**బిసి సంఘం జిల్లా అధ్యక్షులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రం లో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ జాతి జన గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని ప్రధాన డిమాండ్ తో గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా బీసీలు రోడ్లెక్కి ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఓబిసి కులాల లెక్కలు తీయాలంటే కేంద్ర ప్రభుత్వం గడగడ వనికి పోతుందని బీసీల లెక్కలు తేలితే తమకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్రతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం జరిగే జనగణనలో ఓబీసీ కాలం చేర్చడం లేదని ఆయన ఆరోపించారు. ఓబీసీ కాలం చేర్చాలని ప్రధాన డిమాండ్ తో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని అందులో భాగంగానే జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, గెజిట్ నోటిఫికేషన్ల చించివేత,రౌండ్ టేబుల్ సమావేశాలు,ధర్మ పోరాట దీక్షలు చేపట్టడం జరిగిందని అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం స్పందించకపోవడం చూస్తే బీసీలు అంటే నరేంద్ర మోడీకి గిట్టదని తేలిపోయిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంటే దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు వాటికి నేతృత్వం వహించే అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి డిమాండ్ చేయాల్సిన వారు కనీసం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కానీ,లేదా ఉద్యమ కార్యాచరణ గాని చేపట్టడం లేదన్నారు,బీసీ కులగనన చేయకుండా బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా మిగిలిపోతే, బీసీ కులగన చేయాలని డిమాండ్ చేయని పార్టీలు కూడా బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతాయని ఆయన హెచ్చరించారు. దేశంలోని 60 శాతం ఉన్న ఓబీసీలను జెండాలు మోపించుకుంటూ జిందాబాద్ లు కొట్టించుకొని ఓట్లు వేయించుకుంటున్న రాజకీయ పార్టీలు తమ విధానపరమైన వైఖరిని ఈనెల 8లోగా స్పష్టంగా వెల్లడించాలని లేని పక్షంలో 8వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో ఓబీసీల కాలం ఉద్యమానికి మద్దతు తెలపని రాజకీయ పార్టీలను బహిరంగంగా ప్రకటించి వాటిని రాజకీయంగా భూస్థాపితం చేయడానికి తమ ఉద్యమ కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజేందర్, సంతోష్,ప్రవీణ్, నర్సింలుప్రశాంత్,వినీత్,నితిన్,శ్రీకాంత్,మహేందర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్‌లో పేకాట శిబిరంపై పోలీసుల దాడి




**రూ.14,200 నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం.. ఐదుగురు అదుపులో**

**బీర్కూర్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో గ్రామంలోని ఓ ఇంటికి సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు బీర్కూర్ పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది.సమాచారం మేరకు బీర్కూర్ ఎస్ఐ వీకే రాములు ఆధ్వర్యంలో పోలీసులు పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14,200 నగదు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వీకే రాములు తెలిపారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఏజీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎంజే ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుశేఖర్

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 7** ముప్కాల్ మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఏజీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజే ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుశేఖర్ పాల్గొని ఆసుపత్రి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి



నిర్వాహకులు స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏలేటి రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం నర్సారెడ్డి, సంజీవ్ థామస్, ఏజీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అపర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇందల్వాయిలో భయందోళన

# తాళం వేసిన ఇంట్లో రెండు తులాల బంగారం చోరీ

బాధితురాలు తుమ్మల రజిత

। ఎస్సై ఆలస్యపు విచారణపై స్థానికుల ఆగ్రహం

**ఇందల్వాయి, అక్టోబర్ 07,(ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో దొంగలు విరుచుకుపడ్డారు. నివాస గృహాన్ని లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రి వేళ ఇద్దరు అపరిచిత వ్యక్తులు/దుండగులు చోరీకి పాల్పడి రెండు తులాల బంగారాన్ని అపహరించుకెళ్లిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**సంఘటన వివరాలు:**

స్థానికులు మరియు బాధితుల కథనం ప్రకారం... ఇందల్వాయి గ్రామానికి చెందిన తుమ్మల రజిత ఇంట్లో దుండగులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రెండు తులాల విలువైన బంగారు ఆభరణాలను అపహరించి గుట్టుచప్పుడు కాకుండా పారిపోయారు. ఉదయం గమనించిన బాధితురాలు ఆభరణాలు గాయబ్ కావడంతో లబోదిబోమంటూ ఇందల్వాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పోలీసుల అలసత్వంపై గ్రామస్తుల అసంతృప్తి:**

అయితే, ఈ దొంగతనం జరిగి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ పోలీసులు విచారణ వేగవంతం చేయలేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందించినా, స్థానిక ఎస్సై సుమలత ఆలస్యంగా విచారణ చేపట్టడంపై ఎస్సీ కాలనీ వాసులు మరియు గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ మండలంలో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని మరియు చోరీకి పాల్పడిన నిందితులను వెంటనే



పట్టుకుని, బాధితురాలికి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడవచ్చు

. . పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** ప్రతి నిమిషం ఒక ప్రాణాన్ని కాపాడగలదని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి గోల్డెన్ అవర్‌లో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్పందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం ఉండకూడదని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అన్నారు. నిజామాబాదు పోలీస్ శాఖ సౌజన్యంతో సేవ్ లైఫ్ ఫౌండేషన్, వెర్టిస్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో అవగాహన ,సమన్వయ కార్యక్రమం బుధవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ హల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర వైద్య సహాయం అందించి , గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి తరలించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడే విధంగా అత్యవసర సేవల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సీపీ సూచించారు. రోడ్డు ప్రమాదాల జరిగిన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు , బాధితులకు అందించాల్సిన ప్రాథమిక సహాయం , ప్రమాద స్థలం నుంచి ఆసుపత్రికి






తరలించే ప్రక్రియ , వివిధ శాఖల మధ్య సమన్వయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించడం, ప్రమాదంలో చిక్కుకున్న వారికి సహాయం చేయడం , 108, ఇతర అంబులెన్స్ సేవలకు సమాచారం అందించడం వంటి చర్యలను వేగంగా చేపట్టాలని అన్నారు. అదేవిధంగా , తీవ్ర ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసుకురావడానికి ఫైర్ సర్వీస్ సిబ్బంది తక్షణమే స్పందించాలని , 108 అంబులెన్స్ సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందిస్తూ బాధితులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్య సిబ్బంది కూడా రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. ప్రమాద బాధితుడు ఆసుపత్రికి చేరుకునే సమయాన్ని తగ్గించేందుకు పోలీస్ శాఖ--108--ఫైర్ సర్వీస్--అంబులెన్స్--ఆసుపత్రుల మధ్య నిరంతర సమన్వయం ఉండాలని సూచించారు. “ఈ కార్యక్రమంలో నిజామాబాదు ఆదనపు డీసీపీ (అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాదు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సేవ్ లైఫ్ ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ మహేష్ , సీఈవో ప్యూష్ తివారి , సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ ప్రభుత్వానికి తోత్తుగా వ్యవహరిస్తున్నారు

ఇండియా కూటమీ ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ఎన్నికల కమిషనర్ బీజేపీ ప్రభుత్వానికి తోత్తుగా వ్యవహారి స్తున్నా రని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అధ్యక్షతన కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ని తక్షణమే రాజీనామా చేయాలని బుధవారం నిజామాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జ్ఞానేశ్ కుమార్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 13 కోట్లకు పైగా ఓట్లనీ తొలగించారని, రాష్ట్రంలో దాదాపు 90 లక్షలు పైగా, జిల్లాలో అర్బన్లో దాదాపు 80 వేలకు పైగా ఓట్లు తొలగించారని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలం గా వ్యవహారిస్తూ ప్రజాస్వామ్యాన్ని అణిచివేసే విధంగా ఈ ఎన్నికల కమిషనర్ వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు.మా పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వానికి సీఈసీకి వ్యతిరేకంగా కొట్లాడితే అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా, రాష్ట్రంలో మరోసారి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సారద్యంలో మరోసారి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రోగ్రాం పూర్తిగా కేంద్రానికి అనుకూలంగా ఉందని, జిల్లాలో పీసీసీ ఆదేశాల మేరకు మండల కేంద్రాల్లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ధర్నాలు, దిష్టి బొమ్మలు దహన కార్యక్రమాలు చేశారన్నారు. మున్ముందు గ్రామ స్థాయిలో ఇలాంటి ఆందోళనలు నిర్వహించడం




జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసేంత వరకు ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్ ను సమర్థిస్తున్న నిజామాబాద్ బీజేపీ అజ్ఞాన బీజేపీ నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే లు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని, అలాగే బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఇటీవల మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కుక్కలు అని సంబోధించడం జరిగిందని, దినేష్ కులాచారి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, మీలాగా అధికారం కోసం పాకులాడుతూ గుంట నక్కల్లాగా పార్టీలను మార్చే నీచ సంస్కృతి మాది కాదు అని అన్నారు. దేశాన్ని రక్షించడంలో గాని, దేశ ప్రజల ఓట్లను రక్షించడంలో గాని కాంగ్రెస్ నాయకులు కాపలా కుక్కల లాగా ఉంటారని, దేశ ప్రజలకు విశ్వాసాన్ని చూపడంలో కూడా కుక్కకు ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని, ప్రేమ మేము చూపుతామని, మరొకసారి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీరు రోడ్డుపై తిరిగే సమయంలో కుక్కలు అంటే గ్రామ సింహాలే కదా ఆ గ్రామ సింహాలే సింహాలై మీపై తిరగబడి మీ పిక్కలని బొక్కలను ఊడగొట్టి రోడ్లపై పరిగెత్తిస్తామని అన్నారు. దేశ ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే మీ బీజేపీ నాయకుల ఇండ్లను



కాంగ్రెస్ ముట్టడి చేస్తుందని, ఇప్పటికైనా దినేష్ కులాచారి అహంకారపు మాటలు మానుకోవాలని, స్థాయిని మరిచి బుద్ధిలేని మందబుద్ధుడిలా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అర్హులైన ఓటర్లను దేశవ్యాప్తంగా 13 1/2 కోట్ల ఓట్లను తొలగించటం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులను పరిగణలోకి తీసుకోకుండా ఓటర్లను తొలగించే పద్ధతుల్లో ఎన్నికల ప్రధాన కమిషనర్ నిర్ణయించటం పూర్తిగా బిజెపి నరేంద్ర మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సీపీఐ ఏంఎల్ మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి రాములు,నగర మేయర్ ఉమారాణి, కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్,నూడా చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత , ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి , నాయకులు, నగర కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యావ నంది కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి అంతక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని న్యావనంది గ్రామంలో ఇటీవల మరణించిన రాజేశ్వర్ రెడ్డి అంతక్రియలో పాల్గొన్న నిజామా బాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని కుటుంబ సభ్యులకు మనోధర్యం ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు అలాగే పెద్దవాగోట్ గ్రామానికి చెందిన ముత్యం భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది ముత్యం కుటుంబ సభ్యులను బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించే వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ , భూషణ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు అయితఫిలిప్,గోపాల్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## ప్లాస్టిక్ రహిత అడవులపై ప్రత్యేక దృష్టి






**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 7:** ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ భట్ సూచించారు. అటవీ ప్రాంతంలో సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ఇకపై ప్లాస్టిక్ రహితంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడవుల్లో టేకు చెట్ల అక్రమ నరికివేతను అరికట్టడంతో పాటు, అటవీ భూముల ఆక్రమణలపై నిరంతరం నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వన్యప్రాణులు, అటవీ సంపదను కాపాడేందుకు అప్రమత్తంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఇందల్వాయి వద్ద బీసీ కమిషన్‌కు ఘన స్వాగతం

**ఇందల్వాయి, అక్టోబర్ 07,(ప్రజా జ్యోతి ):** ఇందల్వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ ప్రతినిధి బృందానికి ఇందల్వాయి తహశీల్దార్ జి. బాలయ్య ఆధ్వర్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.జిల్లా పర్యటనలో భాగంగా ఇందల్వాయి మీదుగా వెళ్తున్న బీసీ కమిషన్ సభ్యులకు తహశీల్దార్ బాలయ్య శాలువా కప్పి, పూలమాలలతో మర్యాదపూర్వకంగా స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా



మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును తహశీల్దార్ కమిషన్‌కు క్లుప్తంగా వివరించారు. బీసీ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ సామాజిక వర్గాల ఆర్థిక, సామాజిక పురోగతికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పర్యవేక్షణ అత్యంత కీలకమని, అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు మండల రెవెన్యూ అధికారులు (ఆర్ఐలు), విఆర్వోలు, టోల్ ప్లాజా నిర్వహణ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ రిజర్వాయర్ లో నిలువ ఉన్న నీటిని మొదటి బండ్ నుంచి పంట పొలాలకు సాగునీరు విడుదల.

**కోటగిరి, అక్టోబర్ 7, ప్రజా జ్తి** బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ మొదటి బండ్ నుంచి నిలువ ఉన్న నీటిని పంట పొలాలకు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి .రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీటిని రైతుల అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ, ఆయకట్టు పరిధిలోని కొంత వరకైనా పంట పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టారు.



## బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి

. . . నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డా. శరణ్య

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** బ్రెస్ట్ క్యాన్సర్‌పై మహిళల్లో అవగాహన పెంచేందుకు అక్టోబర్ నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తున్నామని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ గైనకాలజిస్ట్ డా. శరణ్య తెలిపారు. ఈ సందర్భంగా డా.శరణ్య మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, రొమ్ములో గడ్డ, ఆకారం లేదా పరిమాణంలో మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావం, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ క్రమం తప్పకుండా బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ చేసుకోవడంతో పాటు, వయస్సు, వైద్యుల సూచన మేరకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కుటుంబంలో బ్రెస్ట్ క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని డా. శరణ్య సూచించారు. “అవగాహన -- ముందస్తు గుర్తింపు -- సకాలంలో చికిత్స.. బ్రెస్ట్ క్యాన్సర్‌పై పోరాటంలో ఇవే కీలకం” అని డా. శరణ్య పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ మహిళల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ కమిషనర్ సాయిచైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినులు అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యతిధిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ కొత్త రూపాల్లో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అత్యాశ, భయం, అత్యవసర పరిస్థితులు, ఉద్యోగాల అవసరం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ప్రధానంగా ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్




ఫ్రాడ్, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్, డీప్‌ఫేక్ ఫ్రాడ్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్ తదితర సైబర్ మోసాల తీరును విద్యార్థినులకు వివరించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ విషయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి నకిలీ యాప్‌లు, వాట్సాప్/టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా పెట్టుబడులు పెట్టించి భారీ మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే పెట్టుబడి లింకులు, యాప్‌లను నమ్మవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ లో పోలీస్, సిబిఐ, కస్టమ్స్ తదితర ప్రభుత్వ సంస్థల అధికారులుగా నకిలీ వీడియో కాల్స్ చేసి కేసుల్లో ఇరుక్కున్నారని భయపెట్టి డబ్బులు బదిలీ చేయించుకుంటారని తెలిపారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేసి డబ్బులు చెల్లించాలని ఆదేశించదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, సురక్షితమైన డిజిటల్ వినియోగం, వ్యక్తిగత సమాచార రక్షణ, ఆన్‌లైన్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ కాకతీయ, ఇన్స్టిట్యూట్స్ డైరెక్టర్ రజనీకాంత్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిఐ శ్రీముఖి, పాష, మాక్లూర్ ఎస్సై అనిల్ రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానం భారత రాజకీయాల్లో నవశకం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధ ప్రజాప్రతినిధిగా ప్రజాజీవితంలో విజయవంతంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ అధ్యక్షతన పాత గంజి ప్రాంగణంలో నిర్వహించిన "వికసిత్ భారత్" సభకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. సభ అనంతరం పాత గంజి నుంచి శివాజీ చౌక్ వరకు భారీ సేవా జ్యోతి కలశ యాత్ర?బైక్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ 25 ఏళ్ల పరిపాలనా ప్రస్థానం భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నవశకానికి నాంది పలికిందని కొనియాడారు. జీవితంలో ఎన్నడూ బ్యాంకు గుమ్మం తొక్కని కోట్లాది మంది నిరుపేదలకు జన్ ధన్ ఖాతాలు తెరిపించి దేశ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశారు. కట్టెల పొయ్యి పొగతో అనారోగ్యం బారిన పడుతున్న కోట్లాది మంది పేద తల్లులు, అక్కాచెల్లెళ్లకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. పీఎం ఆవాస్ యోజన, ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడంతో పాటు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా అన్నదాతల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు. గతంలో ఉగ్రవాదులు దాడులు చేస్తే శాంతి చర్చల పేరిట కాలయాపన చేసేవారని కానీ నేడు మోదీ నాయకత్వంలో సరిహద్దులు దాటి సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్‌తో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిన బలమైన సైనిక సత్తాను ప్రపంచానికి చాటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రాష్ట్రంలో ఎటువంటి అవినీతి లేని పారదర్శక డబుల్ ఇంజిన్ పాలన తీసుకురావడానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్,సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్, మంత్రంతో దేశాన్ని ప్రపంచ అగ్రపీఠం వైపు నడిపిస్తున్న మోదీ కి సారంగాపూర్ ఆంజనేయ స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏ నాయకుడికి సాధ్యం కాని రీతిలో అలుపెరుగని ప్రజాసేవ చేస్తున్న ఏకైక కర్మయోగి నరేంద్ర మోదీ అన్నారు. దీపావళి వంటి పండుగలను సైతం స్వంత కుటుంబంతో కాకుండా దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికుల మధ్య గడుపుతూ 140 కోట్ల భారతీయుల రక్షణ, క్షేమం కోసం రోజుకు 18 గంటలకు పైగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రపంచస్థాయి ఎక్స్ ప్రెస్, అత్యాధునిక అంతర్జాతీ య విమానాశ్రయాలు, స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్, రైళ్లు నవభారత అభివృద్ధి వేగానికి అద్దం పడుతున్నాయని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాంతీయ రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల విస్తరణను మోదీ శరవేగంగా పూర్తి




చేయిస్తున్నారని కొనియాడారు. 2047 నాటికి భారతదేశాన్ని సంపూర్ణ అగ్రరాజ్యంగా మార్చడమే లక్ష్యంగా మోదీ వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తున్నారని, స్వయం సమృద్ధ, స్వావలంబన కలిగిన దేశ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దె భూమన్న, గంగాధర్, భారత్ రెడ్డి, నాగోల్ల లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, న్యాలం రాజు, రాంచందర్, సురేంధర్, బొబ్బిలి వేణు, విజయ్ కృష్ణ, ఓం సింగ్, పిల్లి శ్రీకాంత్, వంశీ గౌడ్, జిల్లా పదాధికారులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బిజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సేవల్లో ముందుండాలి.

**రెడ్ క్రాస్ నూతన కమిటీకి సుదర్శన్ రెడ్డి సూచన.**



**ఎడపల్లి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మరింత విస్తృతంగా మానవతా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సూచించారు. సమాజంలోని నిరుపేదలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. బుధవారం నూతనంగా ఎన్నికైన జిల్లా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి కెంపుల నాగరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెస్సు అనిల్ కుమార్తో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రక్తదానం, విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు, పేదలు--అనాథలకు సహకారం వంటి సేవలను మరింత విస్తృతంగా చేపట్టాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. నూతన కమిటీ సమష్టి కృషితో నిజామాబాద్ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సేవా జ్యోతి కలశ యాత్ర





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి (2001 అక్టోబర్ 7) 25 సంవత్సరాలు ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని కామారెడ్డి పట్టణంలోని 44 వ వార్డు పరిధిలోని జె పిఎన్ రోడ్ వద్ద వీక్షించి, అనంతరం సేవా జ్యోతి కలశ యాత్ర పట్టణ పుర వీధుల గుండా కొనసాగించి నిజాంసాగర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీపాటిల్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఇరవై ఐదేళ్ల రాజకీయ ప్రస్థానం గుజరాత్, భారతదేశ అభివృద్ధిలో నిలిచిన ఒక సువర్ణ అధ్యాయం అని,గుజరాత్ ముఖ్యమంత్రిగా పాలనా దక్షతను చాటిన,దేశ ప్రధానిగా భారత్ కీర్తిని దశదిశలా చాటిన అచంచల దీక్షాధక్షకుడు అని, జీవితంలో నిరంతరం ప్రజాసేవలో, నవభారత నిర్మాణం కోసమేనని,ప్రతి అడుగు ఒక మైలురాయిగా మలుస్తూ, వికసిత భారత్ దిశగా సాగుతున్న అలుపెరుగని ప్రయాణంకు మనం కూడా అండగా ఉండాలని అన్నారు.

# రైతుల్లో సంబరం..



**కలిసొచ్చిన కరీఫ్ సీజన్**

**వరి ధాన్యానికి డిమాండ్**

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్ 7** ప్రస్తుతం మార్కెట్లో వరి ధాన్యానికి మంచి డిమాండ్ ఏర్పడింది వ్యాపారులే కల్లాల వద్దకు వచ్చి బేరం కుదుర్చుకుంటున్నారు పచ్చి వడ్లను కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ప్రైవేటు వ్యాపారులే అధికంగా చెల్లిస్తున్నారు దీంతో రైతులు ఊహించిన దాని కంటే ఎక్కువే ధర లభిస్తుంది ప్రభుత్వం గరిష్టంగా 17% లోపు తేమ నిబంధనతో సన్న రకం వరి ధాన్యనికి ఏ గ్రేడ్ క్వింటాలుకు 2,461 సాధారణ రకానికి 2,441 రూపాయలు చెల్లిస్తుంది మద్దతు ధరగా బోనస్ కింద మరో 500 అందిస్తుంది అయితే ప్రైవేటు వ్యాపారులు మాత్రం జిల్లా వ్యాప్తంగా వివిధ వరి రకాలను బట్టి పచ్చి వడ్లకే 3,100/- నుండి 3,400/- దర రూపాయలు చెల్లిస్తున్నట్లు సమాచారం ప్రభుత్వ కేంద్రాలలో అయితే పేర్లు నమోదు చేయించుకుని నిరీక్షించడం ధాన్యాన్ని ఆరబెట్టడం టార్పాలిండ్ల కిరాయిలు తాలు తరుగు పేరుతో క్వింటాలుకు కిలో రెండు కిలోల చొప్పున కోత పెడతారు హమాలి చార్జీలు లారీ డ్రైవర్ల బస్తాల పేరుతో అదనంగా వసూళ్లు చేస్తారు వడ్లు పంపించాక కూడా డబ్బుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ నేపథ్యంలో తాజాగా ప్రైవేటు వ్యాపారులకు పచ్చి వడ్లు విక్రయించడానికే రైతులు మొగ్గుచూపుతున్నారు ముందుగా వారి నాట్లు వేసిన రైతులు పంట కోయటమే ఆలస్యం డబ్బులు చేతికి రావటంతో సంబరం పడుతున్నారు

# అత్యాచార కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అత్యాచార కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి గౌరవ న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది.నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నంబర్ 70/2025గా నమోదైన కేసులో ఆర్మూర్‌లోని రంగాచారి నగర్‌కు చెందిన అరేపల్లి సాయిలు అలియాస్ సాయన్న (44)పై నేరం రుజువైంది. ఈ కేసు సెషన్స్ కేసు నంబర్ 9/2026గా నిజామాబాద్‌లోని అట్రాసిటీస్ కేసుల ప్రత్యేక సెషన్స్ కోర్టులో విచారణకు వచ్చింది.విచారణ అనంతరం నిందితుడు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 64(1) కింద నేరానికి పాల్పడినట్లు రుజువు కావడంతో న్యాయస్థానం జీవిత ఖైదు (కఠిన కారాగార శిక్ష)తో పాటు రూ.5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన భీంగల్ సీఐ పి. సత్యనారాయణ, ఏర్గట్ల ఎస్ఐ పి. రాజేశ్వర్‌లను పోలీసులు అభినందించారు.న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని నిజామాబాద్ కేంద్ర కారాగారానికి తరలించారు.

# కొమ్ముల రాజేశ్వర్ పార్థివదేహానికి ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి నివాళి



**న్యావనందిలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం న్యావనంది గ్రామానికి చెందిన కొమ్ముల రాజేశ్వర్ అకాల మరణం పట్ల ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పార్థివదేహం వద్ద పూల మాల వేసి నివాళు లర్పించారు.శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం చివరి మజిలీలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల ఎర్రన్న, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 19 రాష్ట్ర స్థాయి వాలీబాల్ విభాగానికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి అండర్--19 రాష్ట్రస్థాయి వాలీబాల్ విభాగానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి దేవి విజ్ఞ అండర్--19 జిల్లా స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. ఇటీవల కలిగోట్ లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో దేవి విజ్ఞ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్--19 రాష్ట్రా స్థాయి వాలీబాల్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని 9/10/2026 నా హన్మకొండ లో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటుంది అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విద్యతో పాటు క్రీడా ప్రతిభను వెలికితీయడానికి పాఠశాలలో ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణ,పట్టుదల,నిరంతర సాధనతో ఈ విజయాన్ని సాధించిందని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు, సిరికొండ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్.. సరఫరా చేయాలి: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి





**విలీన గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు**

**రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి**

**విద్యుత్, అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**నిజామాబాదు రూరల్ ప్రజా జ్యోతి** వ్యవసాయ విద్యుత్ సరఫరాతో పాటు విలీన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ, అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించి పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష**

విద్యుత్ శాఖ ఎస్ఈ రాజేశ్వర్, డీఈఈలు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ఎమ్మెల్యే చర్చించారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యుత్ అంతరాయాల వల్ల పంటలకు నష్టం కలగకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించాలని అన్నారు.లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట ప్రత్యేక డీటీర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు,మరమ్మతులు తదితర విషయాల్లో అంకితభావంతో పనిచేయాలన్నారు.

# జంగంపల్లి వ్యవసాయ సహకార నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , కామారెడ్డి నియోజకవర్గంలోని జంగంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన చైర్మన్‌గా సావుసాని యాదవరెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.

**రైతులకు అండగా పనిచేయాలి..!**

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని





ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జంగంపల్లి నూతన చైర్మన్ సావుసాని యాదవరెడ్డి ని అభినందించిన, రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్నూర్ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాజంపేట మండల అధ్యక్షులు కృష్ణ రావు, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, అధ్యక్షులు బాలరాజు, ప్రకాష్, వీరన్న, లింగ రెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు సందీప్, దోమకొండ మండల అధ్యక్షులు ఆశబోయిన శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజగౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిద్దారములు, మాజీ సర్పంచ్ నర్సింలు, ఫైసల్, పటేల్ సాయిబాబా, బాలకిషన్, సుధాకర్ రెడ్డి, షాద్దుల్లాహ్, నరేష్, బాబు, ప్రభాకర్ గౌడ్, ఆనంద్ రావు, స్వామి, గంగారాం, శివ కుమార్, శ్రీనివాస్ గౌడ్, గోపి గౌడ్, శ్రవణ్ రెడ్డి, దిలీప్ కుమార్, నాగరాజు, బాల్వంత్ రావు, రమేష్ నాయక్, శ్రీను నాయక్, ప్రవీణ్ నాయక్, వార్డ్ సభ్యులు బాబు, బన్నీ, సుజాత, రవి, అమీన్, కార్తీక్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు భరత్, టీంకు, డేవిడ్, అనిరుద్, ప్రదీప్ మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు:**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అనుమానాస్పద లింకులు, సందేశాలకు స్పందించవద్దు..**

**సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి**

**గోదావరిఖని:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం ద్వారా సైబర్ నేరగాళ్లు వాటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా నిర్వహిస్తున్న సందర్భంగా, తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "ఖంజూఇ ఈఖాఖీ ాంఈఖజ ? ఖజీబీబవ. ంష్టతినిని. ఎవతీతిటఎ." అనే నినాదంతో ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగ్రూకత దివస్లో భాగంగా బుధవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సామాజిక మాధ్యమాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్, మంచిర్యాల పట్టణ పోలీసులు, రామగుండం సైబర్ క్రైమ్ పోలీసులు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ..., ప్రస్తుత కాలంలో యువత సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారం, కుటుంబ వివరాలు, ఫొటోలు, ఆర్థిక వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని బహిరంగంగా పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యక్తుల వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని



తెలిపారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. రైతుల నమోదు, యూరియా యాప్ డౌన్‌లోడ్ తదితర పేర్లతో ఎవరైనా ఫోన్ చేసి ఒకసారి ఉపయోగించే సంకేత సంఖ్య బ్యాంకు వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ ాఖ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు లేదా అనువర్తనాల విషయంలో తొందరపడి స్పందించకుండా "ఖజీబీబవ. ంష్టతినిని. ఎవతీతిటఎ." అనే విధానాన్ని పాటించాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా, అనుమానాస్పద అనువర్తనాలను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక మోసాలకు పాల్పడటమే కాకుండా ఇతర విధాలుగా కూడా ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే లేదా అనుమానాస్పద లావాదేవీ జరిగినట్లు గుర్తించిన వెంటనే జాతీయ సైబర్ నేరాల సహాయవాణి 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసుల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత, సహకారం కూడా ఎంతో కీలకమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. విద్యార్థులు తాము సైబర్ భద్రతా జాగ్రత్తలు పాటించడంతో పాటు, తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసం కార్యక్రమాల్లో భాగంగా "ఖంజూఇ ఈఖాఖీ ాంఈఖజ ? ఖజీబీబవ. ంష్టతినిని. ఎవతీతిటఎ." అనే నినాదంతో రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్‌ను పోలీసు అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ డి. వి రంగారెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 47 మందికి రూ.21.09 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం -చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి సంబంధించి 27వ విడతలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధ వారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాసీంపేట గ్రామం లోని రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21.09 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బం దులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ఈ సాయం కుటుంబాలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**వీవో భవనం ప్రారంభం**

గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన అపూర్వ మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని (వీవో భవనం) ఎమ్మెల్యే డాక్టర్




కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించిన ఆయన గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే**

అనంతరం గన్నేరువరం మండలం నర్సింగపేటలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సముద్రాల రామానుజాచార్యులు, ఇన్‌చార్జి ఎంపీడీవో వేమల సురేందర్, మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్‌చారి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముసుకు ఉపేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, స్థానిక సర్పంచ్ కర్నే చంద్రయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, జువ్వాడి మన్మోహన్‌రావు, అలవాల కోటి, మాతంగి అనిల్, అంతగిరి వినయ్‌కుమార్, పరిపూర్ణచారి, సంపత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్-ఏ ధాన్యానికి రూ.2,461 మద్దతు ధర : జుక్కల్ ఎమ్మెల్యే



**డోంగ్లీ అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి)** జుక్కల్ నియోజకవర్గంలోని చిన్న కొడప్గల్, బిచ్కుంద, శేట్లూర్, ఖాత్గావ్, కుర్లా, ఎంబుర, ఏలేగావ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ,2,461 మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నిర్దేశిత సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలి. సీపీ సాయి చైతన్య




**నిజామాబాద్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి ప్రజలకు చేరువ చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ సూచించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి కెంపుల నాగరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెస్సు అనిల్ కుమార్ తో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులు యాదగిరి బుధవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్న సీపీ.. ముఖ్యంగా రక్తదానం, అత్యవసర సమయాల్లో సహాయం, విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం, ఆరోగ్య పరిరక్షణ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేలా యువతను కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సేవలు జిల్లాలో మరింత విస్తరించాలని సీపీ సాయి చైతన్య ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్పల్లి సర్కిల్ నూతన సిఐ సన్మానించిన సిరికొండ మండలం సర్పంచులు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు నూతనంగా సిఐ బాధ్యతలు స్వీకరించిన రామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు దీనిపై సిఐ సానుకూలంగా స్పందించారని తెలిపారు కార్యక్రమంలో సర్పంచులు జిల్లా మల్లేష్ యాదవ్, సర్దార్ సదానంద్, దీపాల నరేందర్, సంద్ర లత శంకర్, వరలక్ష్మి సంతోష్, తెడ్డు సుగుణ రాజేశ్వర్, పిట్ల వనిత నర్సింగ్, లతా భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం.

**కరీంనగర్** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ని అభినందిస్తూ నేడు అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్, కరీంనగర్లో ఘనంగా సన్మానించారు. అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్ మరియు అలయన్స్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల అన్నారెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెర్మాల వెంకటేశ్వర్లు, చెర్మాల పల్లవి, పవన్ కుమార్ వైద్య. డా. ఎ. శ్రీనివాస్ , కొంజర్ల మహేష్, పూలాల శ్యామ్, చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ బృంద సభ్యులు, ఇతర ప్రముఖులు కోల అన్నారెడ్డి కి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.



## దశరథ మహారాజుగా అరుణ్ గోవిల్.. 'రామాయణం' నుంచి ఫస్ట్ లుక్!

బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. గతంలో రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో రాముడి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్, దశాబ్దాల తర్వాత మళ్లీ అదే రామాయణ కథలోకి రావడం విశేషం. ఒకప్పుడు ఒక తరానికి రాముడిని పరిచయం చేసిన ఆయన, ఇప్పుడు అయోధ్య రాజుగా రామాయణ ప్రపంచంలోకి తిరిగి వస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్ అంటూ చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ పోస్టర్‌లో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లుగా కనిపించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, అరుణ్ గోవిల్ కీలకమైన దశరథ మహారాజు పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మొదటి భాగం నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.



## బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు.




## సంక్రాంతి రేసు నుంచి 'విశ్వంభర' ఔట్.. మార్చిలో మెగాస్టార్ డబుల్ ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం.. 'విశ్వంభర'ను 2027 మహాశివరాత్రి సందర్భంగా మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వాస్తవానికి 'విశ్వంభర' ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇది సోషియో ఫాంటసీ కథ కావడంతో సినిమాలోని విజువల్స్, గ్రాఫిక్స్ అత్యంత సహజంగా, అద్భుతంగా కనిపించాలనే ఉద్దేశంతో మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పనులు చేయించినట్లు సమాచారం. క్వాలిటీ విషయంలో రాజీపడకపోవడం వల్లే సినిమా విడుదలలో ఆలస్యం జరిగినట్లు టాక్. ప్రస్తుతం సినిమా తుది కాపీకి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ.. భారీ స్థాయి చిత్రానికి సరైన విడుదల తేదీ, సోలో రిలీజ్ అవకాశాన్ని చూసుకుంటున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు సంక్రాంతి సీజన్ ప్రత్యేకమైనది. దీంతో 'విశ్వంభర' కూడా 2027 సంక్రాంతి బరిలోకి వస్తుందని గతంలో ప్రచారం జరిగింది. అయితే అదే సమయంలో చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మరో భారీ చిత్రం 'కాకా'ను జనవరి 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఒకే హీరో నటించిన రెండు భారీ చిత్రాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ లేకుండా 'విశ్వంభర'ను సంక్రాంతి రేసు నుంచి తప్పించి మార్చిలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 'విశ్వంభర'ను మహాశివరాత్రి సీజన్‌కు తీసుకురావడం వెనుక మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఫాంటసీ కథాంశం, దైవిక అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివరాత్రి పండుగ వాతావరణం మరింతగా కలిసొస్తుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే సంక్రాంతికి 'కాకా'తో సందడి చేయనున్న చిరంజీవి.. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మార్చిలో 'విశ్వంభర'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఒకే ఏడాది తొలి మూడు నెలల్లోనే మెగాస్టార్ నుంచి రెండు భారీ చిత్రాలు విడుదల కానుండటం అభిమానులకు డబుల్ ట్రీట్‌గా మారనుంది.



## 'ఆయా షేర్' వీడియో సాంగ్ విడుదల.. ఈ పాటతోనే 'ది ప్యారడైజ్'చిత్రానికి భారీ హైప్!

నేచురల్ స్టార్ నాని హీరోగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, మాస్ ఎలివేషన్స్‌తో 'ది ప్యారడైజ్' సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇక ఈ చిత్రానికి సంబంధించిన తొలి పాట 'ఆయా షేర్' ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుంది యూట్యూబ్‌తో పాటు డిజిటల్ వేదికలపై కూడా ఈ సాంగ్ అనేక రికార్డులు సాధించింది. దీంతో పాటు 'ది ప్యారడైజ్' మ్యూజికల్ ప్రమోషన్స్‌లో ఈ పాట కీలకంగా మారింది. తాజాగా ఈ పాటకి సంబంధించిన ఫుల్ వీడియో విడుదల చేశారు. ఈ పాటలోని నాని సిగ్నేచర్ స్టెప్పులకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. 'ఆయా షేర్' పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన హై-వోల్టేజ్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాసర్ల శ్యామ్ రాసిన ఎనర్జిటిక్ సాహిత్యానికి అద్దుల జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమదైన శైలిలో గాత్రాన్ని అందించారు. పాటలోని క్యాచీ ట్యూన్, పవర్‌ఫుల్ బీట్స్, మాస్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.యూత్, కాలేజీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఈ పాటకు మంచి క్రేజ్ ఏర్పడింది. సోషల్ మీడియా రీల్స్ నుంచి పబ్లిక్ ఈవెంట్స్, వేడుకల వరకు 'ఆయా షేర్' సందడి కనిపించింది. ముఖ్యంగా పాటలోని బీట్స్, హుక్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకోవడంతో ఇది సెలబ్రేషన్ సాంగ్‌గా మారిపోయింది. 'దసరా' వంటి ఊరమాస్ విజయాన్ని అందించిన శ్రీకాంత్ ఓదెల.. 'ది ప్యారడైజ్'లో నానిని మరింత రగ్గడ్, పవర్‌ఫుల్ పాత్రలో చూపించారు. నాని లుక్, బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఇప్పటివరకు కనిపించని విధంగా నాని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై అంచనాలు మరింత పెంచింది. కాయాదు లోహర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జుయల్, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967